

MVNS ప్రొడక్షన్స్ సమర్పించు
సర్వోదయా ఫిలిమ్స్ వారి
పెళ్ళంటే భయం
గంగాధర
నిర్మాతలు: M.K.గంగరాజు, M.వెంకటేశ్వరరావు

-: న టీ న టు లు :-

య. జి. ఆర్.,

నాగేష్.

నంబియార్.

ఎం. ఆర్. రాధా,

అశోకన్,

సంతానం.

రాజగోపాల్

★

జయలలిత. భారతి, పండరీభాయి, మనోరమ.

ప్లేబాక్

ఘంటసాల, సుశీల, మాధవపెద్ది సత్యం,

T.M. సౌందరరాజన్, సీర్కాళి గోవిందరాజన్.

డైరెక్టర్ : కె. శంకర్

నిర్మాతలు :

యం. కె. గంగరాజు, యం. వెంకటేశ్వరరావు

డిస్ట్రిబ్యూటర్స : ది పూర్ణా పిక్చర్స (ప్రై) లిమిటెడ్

"పెళ్ళంటే భయం"

-: చిత్ర కథ -

లోకులు కాకులంటారు. ఎందుకో తెలుసుకోవాలని ప్రయత్నించడం వ్యర్థం. మరి ఆ కాకులకెందుకు భయపడాలి? అది కూడా అంతే. కొన్ని విషయాలు సహజంగా అలా రూపొందుతాయి. వాటిని ఎవరూ కాదనలేరు - మార్చలేరు.

పెళ్లి కాని పిల్ల లక్ష్మి- 'తంతి వార్త' అనే పత్రిక నడుపుతూ- అసభ్యమైన రాతలతో ప్రజల్ని మోసం చేస్తూ- డబ్బు గడిస్తున్న దుర్యోధనుడి వలలో పడి- వంచితురాలై మాతృమూర్తి అయింది. తనను అన్యాయం చెయ్యవద్దని అతని కాళ్ళా వేళ్ళా పడింది. తిరస్కరించబడింది. కాకుల గోలకు భయపడి - సంతానం కోసం తహతహ లాడుతున్న ఒక దంపతులకు తన ముక్కుపచ్చలారని కూతుర్ని అప్పగించి- భరించ లేని వేదనతో ఒక శ్రీమంతుని ఇంట తల దాచుకోసాగింది.

ఆ శ్రీమంతుని పేరు పరబ్రహ్మం. భార్య గతించగా ఒక్కగానొక్క బిడ్డయైన దేవిని పెంచడానికి లక్ష్మిని దాదిగా నియమించాడు. దేవి అల్లారు ముద్దుగా పెరుగుతుంది ఎండకన్నెరుగకుండా. దేవిలో అనుక్షణం తన కన్న బిడ్డ రూపం కనిపిస్తూంటే-ఒకసారి కళ్ళారా తన బిడ్డను చూసి రావాలనుకున్న లక్ష్మి - ఆ దంపతులు ఆ ఊరు విడిచి వెళ్ళిపోగా, ఆశాహతురాలైంది.

కాలం ఎవరి కోసమూ ఆగదు. లక్ష్మి కూతురు కమలను పెంచి పెద్ద చేసిన ఆ శంకరం మేస్టారు ఆ అమ్మాయికి వివాహం నిశ్చయించాడు. అసలు తల్లిదండ్రులు లేవరో తెలియని కారణం చూపించి- కట్నం ఎక్కువ అడిగారు వరునివైపువారు. పెళ్ళి ఆగిపోయింది. అవమానం భరించిలేని కమల ప్రాణత్యాగానికి పూనుకోగా - 'తంతివార్త' పత్రికలో

రిపోర్టర్‌గా పని చేస్తున్న చంద్రం అనే యువకుడు అడ్డుపడ్డాడు. సద్గుణా లకు ఆలవాలమైన చంద్రం- కమలను చెల్లెలిగా స్వీకరించి ధైర్యం చెప్పి ఆమెను ఇంటికి చేర్చాడు. కాని, ఇంటికి తిరిగొచ్చిన కమలకు శంకరం మేస్టారి శవం ఆహ్వాన మిచ్చింది.

నిరాధారమైన కమల వీధుల పాలై స్మృతి కోల్పోయిన పరిస్థితిలో ఉండగా ఓ జమీందారు పుత్రుడు పరంధామయ్య ఆమెను ఒక సత్రంలోకి చేర్చాడు. స్వేచ్ఛాభ్రమరంలాంటి పరంధామయ్య-ఆమెకు తెలివొచ్చాక పశువాంఛతో బలాత్కరించి, ఆమె సర్వస్వాన్నీ అపహరించి చల్లగా జారుకున్నాడు. పేదసాదలకు సాయం చేసే సందర్భంలో అదే సత్రానికి వచ్చిన చంద్రం, కమలను ఆ పరిస్థితిలో అక్కడ చూసి, ఆస్పత్రిలో చేర్పించాడు. కమల తన విషాద గాధనంతా అతని దగ్గర వెళ్లబోసుకుంది. తన శీలాన్ని దోచు కున్న వ్యక్తి-రూపం తప్ప ఊరు పేరు తనకు తెలియదని బావురుమంది. తను ఎలాగైనా ప్రయత్నించి-ఆ వ్యక్తితోనే ఆమె వివాహం జరిపిస్తానని చంద్రం మాట ఇచ్చి, ఆమెను ఓదార్చాడు.

తన బ్రతుకు మరొకరి భారం కావడం సహించలేని కమల ఒక చిత్రమైన పరిస్థితిలో లక్ష్మిని కలిసింది. ఆమె తన కన్న బిడ్డేనని గ్రహించ లేని లక్ష్మి- ఆమె దుస్థితిపై జాలిపడి తనతోపాటు దేవికి సేవ చేస్తూ కాలం గడపగలదని పరబ్రహ్మం ఇంటికి తీసుకొచ్చింది

దేవి వివాహానికి సంబంధాలు వెతుకుతున్న పరబ్రహ్మానికి జమీం దారు బిడ్డ పరంధామయ్య దృష్టిలో పడ్డాడు. అతని నిజస్వరూపం తెలి యని పరబ్రహ్మం తన కుటుంబ గౌరవానికి తగిన సంబంధం దొరికిందని మురిసిపోయాడు. పెళ్ళి చూపులు ఏర్పాటు చేశాడు.

దేవి అమాయకురాలు. తనకు తెలిసున్నంత వరకూ పెళ్ళి చేసు కున్నవాళ్ళంతా బాధలు పడడమే చూసింది. భర్త అంటే ఒక భయంకర

మైన రాక్షసుడని ఊహించుకొని పెళ్ళి చూపులు మర్నాడనగా అర్ధ రాత్రి వేళ ఇంటినుంచి తప్పించుకుని పారిపోయింది. పోతూ పోతూ - వేట గాడి బారిన పడ్డ లేడిలా- పరంధామయ్య కంట్లో పడింది. ఆ సమయంలో చంద్రం అపద్బాంధవుడిలా అడ్డుపడి పరంధామయ్యకు తగిన శాస్తి చేసి- దేవిని తనతో తీసుకు పోయాడు. తన చిరునామా ఇస్తే తిరిగి ఇంటికి పోవాల్సి వస్తుందనీ, ఇంటికి పోతే పెళ్ళి చేసుకోవాల్సి వస్తుందనీ భయ పడి అతనికి తన ఊరూ పేరూ దేవి చెప్పలేదు. క్రమంగా వారిద్దరి మధ్య సాన్నిహిత్యం - అనురాగం వృద్ధికాసాగింది.

హఠాత్తుగా ఇల్లువదిలి పోయిన కుమార్తె కనిపించక- పెళ్ళి చూపుల్లో అవమానం పొందవలసి వస్తుందన్న బాధతో - పరబ్రహ్మం తన ఇంట్లోనే పని చేస్తున్న కమలను తన కూతురిగా పెళ్ళివారికి చూపిం చాడు. ఆ సందర్భంలో కమలా-పరంధామయ్యలు ఒకర్నొకరు గుర్తిం చుకున్నారు. తన కన్నెరికాన్ని బలిగొని-తనకు తీరని కళంకాన్ని ఆపా దించిన వ్యక్తిని చంపాలన్న కసితో బయల్దేరిన కమలను ఆపి, కమలే తన కన్న కూతురని తెలుసుకున్న లక్ష్మి సంతోషంతో పొంగిపోయింది.

కమల యోగక్షేమాలు తెలుసుకొని పోవడానికి వచ్చిన చంద్రం- దేవి, పరబ్రహ్మం కూతురని తెలుసుకుని - ఆమెను తండ్రి దగ్గరకి తీసు కొచ్చాడు. తన వంశ గౌరవం మంటగలిపిందనీ- తన ఇంట చెడ బుట్టిం దనీ- దేవి తనకు కూతురే కాదనీ - తిరస్కరించాడు పరబ్రహ్మం.

పరబ్రహ్మం కూతురుగా మసలుతున్న కమల-ఒక్క కళంకిణి అనీ అతని అసలు కూతురు దేవి లేచి పోయిందని- లోకానికి తెలియ జేస్తా ననీ బెదిరించాడు పరంధామయ్య. అన్నీ - అందరికీ సమస్యలే

ప్రపంచంలో ప్రతి సమస్యకూ పరిష్కారం ఉంది-ఉంటుంది.

ఈ కథలో సమస్యలన్నిటినీ పరిష్కరించిన కర్త చంద్రం.

ఎలా చేసాడో వెండి తెరపై చూడండి !

పాటలు

1 పాట రచన : శ్రీ శ్రీ; పాడినవారు : ఘంటసాల, సుశీల

చంద్రోదయం ఒక పిలుపైనదో
చెందామరే చెలి కన్నైనదో
భూలోకమే స్వర్గమై ఆడెనో
ఈవేళ విరి కన్నెవశమాయెనో

తొలిసారి లాలించి మనసీయవో
కవ్వించి వూరించి కనజాలవో
చెలి మీద చనువార దయవుంచవో
కలలోన కథలల్లి పులకించవో
అందాల ప్రణయాల కురిపించవో

సరితోడయీ వుంటే విరివానలో
ఆవేశమే వుంది నీపాటలో
ముదమార నిను చూడ మదిమారెనో
నీ రాణి కొలువాయె నీ చెంతనూ (సరితోడై)

మోహాలు చిలికించి కనిపించవో
ముత్యాలు తొలకించి అగుపించవో
సంగీత మొలకించి పులకించవో
సంతోష మెలయించి వికసించవో
నాలోన తొలి కోర్కె రగిలించవో ॥చంద్రో॥

నాలోన మృదువీణ నినదించెనే
నీలోన నెలరాజె వుదయించెనే
గురి చూసి యీ ఆట గెలిపించెనే
ఇక మీద సుఖశాంతి చిగిరించెనే ॥చం॥

నీలోన ఎనలేని అభిమానమో
నాయందె వుదయించు సుఖరాగమో
ప్రేమించి మధుగీతి పలికించవో
మదినిండ దీపాలు వెలిగించవో
అందాలనవలోకం అనిపాడవో

2 పాట రచన : శ్రీ శ్రీ పాడినది :: **సుశీల**

గట్టిమేళం కొట్టిన కల్యాణం
చిట్టి తాళి కట్టిన కల్యాణం
పూమాలలు మార్చిన కల్యాణం

నాకల్యాణమట కల్యాణం
మీ కల్యాణమట కల్యాణం

వక్క లాకులుంచి ఊళ్ళో వారిని పిలిపించి
దీపం వెలిగించి ఇంటికి ముగ్గులు వేస్తారు
పూవులు తెచ్చే బావయ్య వచ్చి మాలలు వేస్తాడు!
పట్టు చీరతో అమ్మాయి పెళ్ళి కుమారుని కాళ్ళనుతాకాలి—ఈ
అబ్బాయికి సుబ్బాయికి కల్యాణమట కల్యాణం

నా కల్యాణమట కల్యాణం!
మీ కల్యాణమట కల్యాణం!

పారాణి పూసుకొని కాళ్ళకు మట్టెలు వేసుకొని
అత్తను దరిజేరి మామ గారన్నది తలదాల్చి
వింతనడకతో కూరిమినిండగ
పిల్లదికనిపించె— ఆమె
కన్నుల అందం కాచిన వరుడు — ఆశపడిపోయె
కొంటికోణంగితో పూదండకూ కల్యాణ మట కల్యాణం

పట్టు చీర కట్టు నాకొక చిట్టె తిలకముంచు
కట్ట కథందామా మనదే కొత్త వివాహమట
పాలు ఫలాలు ఆరగించగా ఆశయే పెరిగింది
జాజిమాలలుతోనూ తోరణాలతో సంబరం జరిగింది
ఈ నెమలి పిట్టకు కోతిపిల్లకు కల్యాణ మట కల్యాణం

3 పాట రచన : శ్రీ శ్రీ, పాడినవారు : ఘంటసాల, సుశీల.

ఆశలతో ఆడెనే
నాయెదయే ఊగెనే
ఏలాటిదో యీ యామిని -నే-
డానంద మాయెనే!

ఆడే నీ వయసు తొలివయసు
పాడే నీ మనసు నా మనసు
ఆనవ భావన హాయిగ నిలుచు
మానిని నాకొక దూతిక నను
ఇదియే సుఖమనుమూ- దేవి!

ఆశలతో ఆడెనే
నాయెదమే ఊగెనే
ఏలాటిదో యీ యామిని!
నేడే రుజువాయెనే!!

భారమ్మగు మెకం - యీ మెకం
హారమ్మగు మనకు - యీలోకం
పూవెలె పూచెను మనకొరకిచట
తారలే పాడెను మనకొరకచట
ఎంతటి అతిశయమో!
సాగినదో భావనా - అందినదో దీవనా
మె కం తెచ్చెనె యామినీ - ఆహా ఎలజివ్వని

4 పాట

రచన : శ్రీశ్రీ

పాడినది : T.M. సౌందరరాజన్ & శిర్కాళి గోవిందరాజన్

సన్యాసమెందుకు చాలించు-నీ
కుటుంబం యేమౌనో యోచించు
కాశికి పోకు పరదేశి-నీ
కలత వీడనోయ్ సుఖవాసి! ॥సన్యాస॥

పెళ్ళా మనకు పెనుదయ్యం-అది
పట్టిన చాలు ఒక కయ్యం - నను
కుట్టకుపాము ఇల్లాలా - ఇక
సుఖపడతారా ఎవరైనా?
కాశికి - కాశికి పోతాదయవుంచు - న
న్నిక మీదైనా బతికించు ॥సన్యాస॥

ఆదరమిచ్చి వాదనమాని
అనుమానాలే మదివిడనాడి!
ఆమెను మెచ్చి చేరువవాసి
ఆమెను మించదు దూరపుకాశి ॥సన్యాస॥

అవస్థ పొందును పటు సంసారి
అవ్వాయ్ నీవాక బ్రహ్మచారి
తలగడ మంత్రం బుద్ధిని చెరచు
తారక మంత్రం మోక్షం ఒసగు
॥సన్యాస॥

సంసారమెపుడు సంతస మిచ్చు
ఇది వేమన్నయే తెలిపిన వేదం!
కుటుంబ దీపం! పతితియెకాదా!
క్రోధం మరచిన స్వర్గమురాదా!
భక్తికి వరవడియె సన్యాసం!

పుణ్యవంతుల సహవాసం
అదియె సంతోషం
శక్తి కి పరవడి సంసారం!
జవ్వని జీవిత నవరాగం వేయకు
వెర్రివేషం!

కాశినాధుడే నా దైవం!
కట్టిన పడతియె కులదైవం!
పడతియు దైవం ఒకటేనా!
పడతిలేక మరి దైవమేదీ!

అనకు నను వెనుకకు చనుమని అనకు
నీవు కులసతి మరువకు తుదకు!
పగయే వలదు
పగయే వలపై! మెరయు!
పడినవి చాలిక భయము
కలతలు వలదిక చనుము
ఇంటికి యీ క్షణమే!

5 పాట   రచన : శ్రీ శ్రీ   పాడినది : మాధవపెద్ది

బుద్ధుడు ఏసూ గాంధీ పుట్టిన
భూమిని కనలేరా! ఔరాదీనజనములారా!
గంగాయమునా కావేరి పెన్నా ఉన్నవి జనులారా
గాయం మాన్పేదాహం తీర్చే సుధారసమెకాదా!
జీవితమేమో బాధలకేనా సుఖపడుటికలేదా?
మానం ఒకటే మేలని తలచే మనకీశ్రమయేలా!

రేయి వచ్చిపోగా పగల్ రాకపోదా!
బలంవాడిపోగా – తోడునీడలేదా!
ఇరుల్ విచ్చిపోయ్ పరం జ్యోతివుంది!

ఎదిరించే ఛాటీ నాలోనవుంది!

దుర్మార్గంబుగ నడచు వారినీ దైవం పరి మార్చు
సన్మార్గంబున జాతి విలువలు తప్పక కొనసాగు॥
పగే ఉన్నమీద కృపారసంరాదే
ధనం ఉండగానే దయారసంలేదే!!

మనం అన్న కోట తెరిసేనే చాలు
అదేసీమ తానై దైవం వచ్చి చేసు
కిల కిల నవ్వులు వల వల ఏడ్పులు
విధివశమనరాదే
తులువలయెదలా దొలిచెడి నైచ్యం
దైవము కనరాదే!

వినవే ద్రౌపది, నే
నెవరనుకున్నావు
దుర్యోధను సోదరుడ
దుశ్శాసనుడను వాడ
రారాజు ఆనతిమె
యీరోజు సాగిసా
నినుగాచే వారెవరూ
రాలేరు యీనాడు!
నాదబిందు కళాబ్బినమోనమో
వేదవందిత రూపా నమోనమో

కాంతి ప్రెస్, విజయవాడ_2.

: సాంకేతిక నిపుణులు :

మాటలు	....	శ్రీశ్రీ, కె. అప్పారావు
పాటలు	....	శ్రీశ్రీ
సంగీతం	....	యం.ఎస్. విశ్వనాథం, పామర్తి
కూర్పు	....	ఆర్. హనుమంతరావు
డైలాగ్స్ రికార్డింగ్		యం. కె. శ్రీనివాసన్
సాంగ్స్ ,,	....	ఎ. ఆర్. స్వామినాధన్ (విజయాగార్డెన్స్)
స్టుడియోస్	....	సత్యా స్టుడియోస్, విజయా గార్డెన్స్ గోల్డెన్ స్టుడియో, థామస్ స్టుడియో
నిర్మాణ నిర్వహణ	....	పాతూరి సుబ్బారావు యన్. అంబికేశ్వరరావు
లేబరేటరీ	....	A.V.M. లాబ్ వాసు లాబరేటరీ
పబ్లిసిటి	....	గంగాధర్
పబ్లిసిటి కన్సల్టెంట్స్	....	**B R P**

అసిస్టెంట్సు :

ఎడిటింగ్	....	సూర్యనారాయణన్
డైలాగ్స్	....	భుజంగరావు
సౌండ్	....	సుందరం
స్టిల్స్	....	సారధి
రీరికార్డింగ్	....	**S. P.** రామనాధన్
కెమెరా	....	తంబు